అంగన్వాడి కేంద్రం, పంచాయతీ కార్యాలయాన్ని
ప్రారంభించిన మంత్రి పొంగులేటి

కొత్తగూడెం అక్టోబర్ 15 నవభూమి ప్రతినిధి: బూర్గంపాడు మండలం తాళ్లగుమ్మూరు లో అంగన్వాడి కేంద్రం, పంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. రూ.12 లక్షల ఐటీసీ నిధులతో నిర్మించిన అంగన్వాడీ, 20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన పంచాయతీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, కాంగ్రెస్ టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, సిడిపిఓ రేవతి తదితరులు పాల్గొన్నారు.

లారీ బైక్ ఢీ: ఇద్దరి మృతి

◆ ఒకరి పరిస్థితి విషమం

చర్ల అక్టోబర్ 15 నవభూమి ప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతం చర్ల నుంచి వెంకటాపురం సుబ్బంపేట లో ఇసుక లారీ డీ కోట్టడంతో స్పాట్లో ఇద్దరు మృతి చెందారు. మరొకరి పరిస్థితి తీవ్ర విషయంగా ఉంది. చర్ల కు చెందిన ముగ్గురు యువకులు రేవంత్, మురళి, పాషాలు ద్విచక్ర వాహనంపై సుబ్బంపేట నుంచి చర్ల వైపుకు వస్తుండగా వేగంగా దూసుకొస్తున్న ఇసుక లారీ అదుపు తప్పి ఏదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం పైకి దూసుకెళ్లిన ఘటన చోటుచేసుకుంది. ఇద్దరు యువకులు లారీ ముందు టైర్ క్రింద పడి రేవంత్, మురళి మృతి చెందాగా, పాషా పరిస్థితి విషమంగా ఉంది. మృతిదేహాలను చర్ల కు తరలించగా, క్షతగాత్రున్ని భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీంతో చర్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. యువకులు చర్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు. తల్లిదండ్రులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు

నవభూమి
తెలంగాణ
అనుబంధం
16 అక్టోబర్,2024 బుధవారం పేజిలు:6
www.epaper.navabhoomi.in

మానసిక ఒత్తిడికి గురికావద్దు
సమస్య చెప్పండి

- ◆ ప్రతి గురువారం పోలీసు కోసం దర్బార్
- ◆ మీకు నేనున్నా జిల్లా పోలీసులకు ఎస్పీ రోహిత్ రాజు భరోసా

15-Oct-2024 10:19:02
State Highway 12
Julurupad

BHADRADRI
KOTHAGUDEM
H RAJU. I.P.S.
ENT OF POLICE

కొత్తగూడెం అక్టోబర్ 15 నవభూమి ప్రతినిది,:ప్రాణం చాలా విలువైంది, ఏ సమస్య అయినా కుటుంబం కంటే చిన్నదే, కుటుంబం ముఖ్యం, సమస్యలకు బెదర వద్దు మీకూ తోడు నేనుంటా సమస్య ఏది ఉన్నా నాకు చెప్పండి అంటూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీసు సిబ్బందికి భరోసా ఇచ్చారు. మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కాన్ఫరెన్స్ ద్వారా హితవు పలికారు. పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది చిన్న చిన్న కారణాలు, సమస్యలతో మానసిక ఒత్తిడికి గురికావద్దని, తమకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇటీవల జిల్లాలో జరిగిన సంఘటనలు తనను ఎంతో బాదించాయని ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. క్షణికావేశానికి లోనయ్యి తమ కుటుంబాల గురించి కూడా ఆలోచించకుండా ప్రాణాలు తీసుకోవడం చాలా బాధాకరమన్నారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు. తమకు కేటాయించిన విధులను నిజాయితీతో సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, బందోబస్తులు, వరదల సమయంలో విధులు, మావోయిస్టుల కార్యకలాపాలను అరికట్టడం, గంజాయి అక్రమ రవాణాను నివారించడం లాంటి విధులను సమర్థవంతంగా నిర్వహించడంలో జిల్లా పోలీసులకు మంచి పేరు ఉందని గుర్తుచేశారు. దురలవాట్లకు దూరంగా ఉంటూ, మంచి నడవడికతో ప్రజలకు సేవలు అందిస్తూ బాధ్యతగల పోలీస్ అధికారిగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. అనంతరం కాన్ఫరెన్స్ ద్వారా కొంతమంది తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి తెలిపారు. వాటి పరిష్కారానికి సత్వరమే కృషి చేస్తామని ఎస్పీ భరోసా కల్పించారు.

పాఠశాల భవనాన్ని కూల్చిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరన్ డిమాండ్



కాటారం,అక్టోబర్ 15 నవభూమి ప్రతినిధి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చిదినేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణం లో గల తరగతి గదుల భవనాలను ఎలాంటి అనుమతులు లేకుండా కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా కూల్చి వేశాడని,అతనిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరన్ డిమాండ్ చేశాడు. మంగళవారం రోజున పాఠశాలను సందర్శించి అక్కడ ఉన్న గ్రామస్తులతో వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేశారు.చిదినేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు,కాంట్రాక్టర్లు కలిసి భవనం కూల్చివేతకు పాల్పడ్డారని,జిల్లా కలెక్టర్,జిల్లా విద్యాశాఖ అధికారి నుంచి ముందస్తు అనుమతులు లేకుండా భవనాన్ని ఎలా కూల్చి వేస్తారని ప్రశ్నించారు.శిథిలావస్థకు చేరుకున్నప్పటికీ ప్రభుత్వ భవనాలను కూల్చాలంటే సంబంధిత శాఖ అధికారుల సమగ్ర సమాచార నివేదిక మేరకు మాత్రమే చర్యలు చేపట్టాల్సి ఉండగా ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా భవనాన్ని కూల్చడం చట్ట విరుద్ధ చర్యగా బొడ్డు స్మరన్ అన్నాడు.ప్రభుత్వ పాఠశాల భవనాన్ని కూల్చివేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు,సదరు కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరన్ గ్రామస్తులతో కలిసి డిమాండ్ చేశాడు.పాఠశాల భవన కూల్చివేత పై గ్రామ ప్రజలు కూడా ఆవేదన వ్యక్తం చేశారు.

శాఖాహార ర్యాలీని విజయవంతం చేయండి

కాటారం,అక్టోబర్ 14 నవభూమి ప్రతినిధి:పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో అక్టోబర్ 27 వ తేదీన జరుగబోయే మెగా శాఖాహార ర్యాలీకి,ధ్యాన విజ్ఞాన క్లాసులకు కాటారం మండలం లోని పిరమిడ్,యోగా,ధ్యానం మాస్టర్స్ అందరూ హాజరై ఇట్టి శాఖాహార ర్యాలీని విజయవంతం చేయాలని రాజేష్ మాస్టర్,సత్యం మాస్టర్ లు కోరారు.సోమవారం రోజున మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి కర పత్రాలను విడుదల చేసారు.ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ శాకాహార ర్యాలీనీ విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యోగ సాధకులు,ధ్యాన మాస్టర్ లు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మార్క్యూ ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల ఓవర్ సబ్‌స్క్రిప్షన్ క్యూఐపి

మూసి వేస్తున్న హై-టెక్ పైప్స్ లిమిటెడ్

హైదరాబాద్; 15 అక్టోబర్ (నవభూమి): హైటెక్ పైప్స్ లిమిటెడ్ (ఎన్ఎస్ఈ : హైటెక్, బీఎస్ఈ: 543411) భారతదేశంలోని ప్రముఖ స్టీల్ ట్యూబ్‌లు మరియు పైపుల తయారీ సంస్థ, ఓవర్‌సబ్ ఇన్వెస్టర్ల ద్వారా రూ. 5,000 మిలియన్ క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ (క్యూఐపి) విజయవంతంగా మూసివేయబడినట్లు ప్రకటించింది. . అక్టోబర్ 7, 2024న ప్రారంభమైన క్యూఐపి (పోస్ట్ మార్కెట్ అవర్స్) మరియు అక్టోబర్ 11, 2024న మూసివేయబడింది, రూ. 8,000 మిలియన్లకు పైగా బిడ్‌లను అందుకుంది. మార్క్యూ క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల నుండి వచ్చిన అధిక స్పందన, కంపెనీ వృద్ధి అవకాశాలపై బలమైన విశ్వాసాన్ని ప్రదర్శిస్తుంది.క్యూఐపి మ్యూచువల్ ఫండ్స్, మరియు ప్రఖ్యాత విదేశీ సంస్థలు మరియు ట్రెజరీలతో సహా అగ్రశ్రేణి సంస్థాగత పెట్టుబడిదారుల యొక్క విభిన్న సమూహాన్ని ఆకర్షించింది, పరిశ్రమ సవాళ్లను నావిగేట్ చేయడంలో మరియు ఈ ఆర్డబ్ల్యూ (ఎలక్ట్రిక్ రెసిస్టెన్స్ వెల్డింగ్)లో పెరుగుతున్న డిమాండ్‌ను ఉపయోగించుకోవడంలో హై-టెక్ సామర్థ్యంపై మార్కెట్ యొక్క నమ్మకాన్ని పునరుద్ఘాటించింది. ఉక్కు గొట్టాలు మరియు పైపుల విభాగం.చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అజయ్ కుమార్ బన్సల్ మాట్లాడుతూ, “మా వృద్ధి వ్యూహంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచించే క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ (క్యూఐపి) విజయవంతంగా ముగిసినట్లు ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము. ఇది మా సామర్థ్య విస్తరణ లక్ష్యాన్ని నెరవేర్చుకోవడానికి మరియు మా మార్కెట్ ఉనికిని మరింత బలోపేతం చేయడానికి మాకు సహాయపడుతుంది.“బలమైన ఆర్థిక సౌలభ్యం మరియు స్పష్టమైన వృద్ధి పథంతో, సూర్యోదయ అవకాశాలను ఉపయోగించుకోవడానికి మరియు వాటాదారుల విలువను మరింత ఆప్టిమైజ్ చేయడానికి మేము మంచి స్థితిలో ఉన్నాము” అని శ్రీ అజయ్ కుమార్ బన్సల్ జోడించారు.హెూల్ టైమ్ డైరెక్టర్ మిస్టర్ అనీష్ బన్సాల్ మాట్లాడుతూ, “ఇష్యూషన్‌కు వచ్చిన అద్భుతమైన స్పందనతో మేము థ్రిల్ అయ్యాము మరియు మా ఇన్వెస్టర్లు మాపై ఉంచిన నమ్మకానికి చాలా విలువ ఇస్తున్నాము. ఈ నిధులను వ్యూహాత్మకంగా కేటాయించడం ద్వారా, మేము ఆదాయాలను పెంచడమే కాకుండా, స్కేల్, వ్యయ సామర్థ్యాలు మరియు విలువ ఆధారిత ఉత్పత్తుల వాటాను పెంచడం ద్వారా లాభదాయకతను పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మేము మా సామర్థ్యాలను రెట్టింపు చేసే మార్గంలో ఉన్నాము మరియు రాబోయే 3 సంవత్సరాలలో మా సామర్థ్యాలను 2 మిలియన్ టన్నులకు విస్తరించడం మా లక్ష్యం.

గ్రామపంచాయతీలను ఆకస్మిక

తనిఖీ చేసిన ఎన్ఎల్ఎం టీం

మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి అక్టోబర్ 15 (నవభూమి): జైపూర్ మండలంలోని గంగిపల్లి మరియు బెజ్జల గ్రామపంచాయతీలను సెంట్రల్ టీం అయిన నేషనల్ లెవల్ మానిటర్స్ (ఎన్ఎల్ఎం టీమ్) పర్యటించారు. ఈ సందర్భంగా ఎన్ఎల్ ఎం కేంద్ర కమిటీ సభ్యులు కెహెచ్ సునీల్ మరియు సీవీ .బాలమురళి గ్రామ పంచాయతీలో పర్యటించి గ్రామ పంచాయతీ ప్రొఫైల్స్, క్యాష్ బుక్స్, పెన్షన్లు, జనాభా లెక్కలు, కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా గ్రామ పంచాయతీలో చేపట్టిన పనుల వివరాలు, జీపీడీపీ ప్రణాళిక తయారీ విధానము, మిషన్ అంత్యోదయ గ్యాప్స్ , ఇతర శాఖల తో సమన్వయం కలిగి యుండుట, వాత్సల్య పథకం అమలు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం ఫీల్డ్ విసిట్ లో భాగంగా స్మశాన వాటిక, కంపోస్టు పిట్, హారికల్చర్ ప్లాంటేషన్, పెరకొలేషన్ ట్యాంకులను పరిశీలించి అట్టి వివరాలను నమోదు చేశారు. జైపూర్ మండలం నకు విచ్చేసిన ఎన్ఎల్ఎం టీం సభ్యులను ఎంపిడిఓ, ఎంపీఓ మరియు ఇతర అధికారులు శాలువాతో సన్మానించారు. ఈ పర్యటనలో ఎంపిడిఓ జి.సత్యనారాయణ, ఎంపీఓ శ్రీపతి బాపు రావు ఏపీడి సదానందం,ఏపీఎం ఐకేపీ రాజ్ కుమార్,ఏపీఓ ఈజీఎస్ వెంకటేశ్వర్లు,ఈసీ ఈజిఎస్ రాజమొగిలి, టిఎ శృతి, గంగిపెల్లి బెజ్జాల గ్రామాల పంచాయితి కార్యదరర్శులు ఏ.సత్యనారాయణ, ఏ.రమాదేవి, ఐకేపీ సీసీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వేతన కూలీలు, పెన్షనర్లు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాంబాల్ నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్

షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి : లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు మూడవత్ రాంబల్ నాయక్ జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావుని దసరా పండుగ సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది

ఈ సందర్భంగా కేటీఆర్ రాంబల్ నాయక్ ని జన్మదినం సందర్భంగా శాలువా, పూల బొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి కేటీఆర్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

హలో మాల చలో నాగర్ కర్నూలు గోడ పోస్టర్ విడుదల చేసిన మాల కమ్యూనిటీ నాయకులు

వీపనగండ్ల అక్టోబర్ 16 నవభూమి వీపనగండ్ల మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఈనెల 27వ తేదీన నాగర్ కర్నూల్ లో జరుగుతున్న మాలల ఆత్మగౌర సభను జయప్రదం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మొలకలపల్లి మద్దిలెట్టి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,,సుప్రీం కోర్ట్ ఎస్సీ వర్గీకరణ రివ్యూ పిటిషన్లను కోటివేయడాని సుప్రీం కోర్ట్ వైఖరి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రాథమిక హక్కులను కాలరాసేలా ఉందన్నారు. ఆగస్టు 1న సుప్రీం కోర్టు ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 గా ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ, రివ్యూ పిటిషన్ దాఖలు చేయడాన్ని సుప్రీంకోర్టు అనుమతించి ఉంటే, కోర్టుల పట్ల సామాన్య ప్రజలకు నమ్మకం, గౌరవం పెరిగి ఉండేదన్నారు.ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో సుప్రీం కోర్ట్ తీర్పు శిలాశాసనం కాదన్నారు. ప్రజాస్వామ్య దేశంలో పార్లమెంటరీ వ్యవస్థ సుప్రీమ్ అన్నారు. మనువాద ప్రభుత్వాలు దళితులు ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు.అనంతరం మాలల ఆత్మగౌరవం సభ పోస్టర్ విడుదల చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బిజ్జ సహదేవుడు , మాల ఉద్యోగ సంఘం నాయకులు జెట్టి వెంకటస్వామి . సంపత్ రావు పల్లి మాజీ సర్పంచ్ మోజర్ల రామేశ్వరరావు. సగినేనిపల్లి మాజీ సర్పంచ్ వీరయ్య. సంపత్రావు పల్లి మాల మహానాడు గ్రామ అధ్యక్షులు మోజర్ల నాగముని. మండల కేంద్రానికి చెందిన జెట్టి.చిన్న కురుమయ్య ఏ చెన్నయ్య. జెట్టి కేశవులు ఈ కార్యక్రమంలో సంపత్ రావు పల్లి సగినేనిపల్లి గ్రామాలకు చెందిన నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ముఖ్య అతిథిగా డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్

మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి అక్టోబర్ 15 (నవభూమి): భీమారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం చెన్నూరు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మెండే మల్లేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ నేడు మాజీ రాష్ట్రపతి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సామాన్య కుటుంబం నుంచి దేశ అను శాస్త్రవేత్తగా జాతి పితామహుడిగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం భావితరాలకు సదాస్ఫూర్తిదాయకంగా సమస్త ప్రపంచానికి ఆదర్శంగా క్షిపణి పితామహుడు మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో భీమారం మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు బోర్లకుంట శంకర్,పరకటి రాజన్న, అంబటి రాజ్ కుమార్, బాసాని సాగర్, బండి బానేష్, కసర్ల సంజీవరెడ్డి, బోర్లకుంట బానేష్, నాయకులు పాల్గొన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన

హామీలను అమలు చేయాలి

◆ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్ భారీ ర్యాలీ

ప్రదర్శన - ధర్నా
CPI(ML)

మహబూబాబాద్జిల్లా బ్యూరో నవభూమి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని కౌలు రైతులకు భూమి యజమానులకు వర్తించే అన్ని సబ్సిడీలను పథకాలను వర్తింపజేయాలని రైతులకు కౌలు రైతులకు పంట సహాయం కింద ప్రకటించిన 15000 వ్యవసాయ కూలీలకు ఏటా 12000 హామీలను వెంటనే అమలు చేయాలని నిరుద్యోగ భృతి తో పాటు ఆటో డ్రైవర్లకు ఇచ్చిన ఏట పదివేల ఆర్థిక సహాయాన్ని అమలు చేయాలని వికలాంగులు ఒంటరి మహిళలు వృద్ధులకు ఆసరా పెన్షన్ పెంపును వెంటనే అమలు చేయాలని షాదీ ముబారక్ పెళ్ళికానుక పథకాన్ని అమలు చేయాలని రుణమాఫీ కానీ రైతులకు తక్షణమే రెండు లక్షల రుణా మాపిని చేయాలని మహబూబాబాద్ పట్టణంలో 58 59 జీవో ప్రకారం సర్వే చేసిన ఇండ్ల స్థలాలకు దరఖాస్తు చేస్తున్న వారందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని గార్ల మద్దివంచ గ్రామాల మీద పాకాల వేటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని తదితర డిమాండ్లతోసిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనం నుండి బస్టాండ్ సెంటర్ మీదుగా మదర్ తెరిసా సెంటర్ మీదుగా అండర్ బ్రిడ్జి గవర్నమెంట్ హాస్పిటల్ నెహ్రూ సెంటర్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు.లిఅనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మండల వెంకన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బండారు ఐలయ్యలి లో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు దాటింది ఎన్నికల ప్రణాళిక ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేకపోయింది ప్రభుత్వం ఏర్పడగానే ప్రజాపాలన పేరుతో ఆరు గ్యారెంటీ లో అర్హులైన వారితో హడావుడిగా దరఖాస్తులను స్వీకరించి వాటిని ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయడానికి పూనుకో లేదు మహాలక్ష్మి స్కీం కింద మహిళలకు ప్రతినెల 2500 ఆర్థిక సహాయము రైతు భరోసా కింద రైతులు కౌలు రైతులకు ఏట 15 వేల రూపాయల పెట్టుబడి సహాయము వ్యవసాయకూలీ లకు సంవత్సరానికి 12, సహాయము ఇందిరమ్మ ఇండ్లు గ్యారెంటీ కింద ఇంటి స్థలాలు ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం ఉద్యమకారుల కుటుంబాలకు 250 చదరపు గజాల ఇంటి స్థలము కేటాయించి కేటాయింపు యువజన వికాస పథకం కింద విద్యార్థులకు 5 లక్షల భరోసా విద్యా భరోసా కార్డు చైయు త కింద నాలుగు వేల పెన్షన్ 10 లక్షల ఆరోగ్య శ్రీ బీమా పథకాలన్నీ అమలు చేస్తామని నేటికీ అందని ద్రాక్షగా మీగాలాయి దర్గా చేసుకున్న వారంతా వీటి అమలు కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు రైతాంగ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు జరిపి రైతు ప్రజాసంఘాల మేధావుల సూచనలను స్వీకరించి వాటిపై నిర్ణయం తీసుకొని అమలు చేయడంలో జపం జరుగుతుంది. రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదు వాస్తవ కౌలు రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రోత్సహం లేదు వారంతా అనేక సమస్యతో సతమతమవుతున్నారు. ధరణి సమస్య భూమి యజమానులకు పెను భూతంగా మారింది కొత్త రేషన్ కార్డు ఎస్సీ ఎస్టీ బీసీ డిక్లరేషన్ నిరుద్యోగ భృతి హామీ కలగనే మిగిలిందని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెండింగ్లో ఉన్న ఐదు లక్షల మంది రైతుల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల ఆందోళన ఉధృతం తీవ్రతరం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలవత్ లింగన్న జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు గూగులోత్ సక్రు ఊడుగుల లింగన్న ఆలకుంట్ల సాయిలు ఎం యాకయ్య భరత్ సామ పాపయ్య లక్ష్మయ్య తర్వాత కోటేష్ జి గణేష్ ఎండి జబ్బర్ చీర యాకయ్య కుకముడి యాకయ్య అనిత కల్పన మునిత పుష్ప యాకాంబరం మామిడి వెంకన్న తదితరులతో పాటు 400 మంది ప్రజలు పాల్గొన్నారు అరుణోదయ కళాకారులతో కళా ప్రదర్శనలతో ర్యాలీ నిర్వహించారు.

యువతరానికి స్ఫూర్తి ప్రధాత ఏపీజే అబ్దుల్ కలాం

షాద్నగర్ నవభూమి ప్రతినిధి :సమస్త ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన నిరాడంబరుడు,క్షిపణి పితామహుడు,భారత మాజీ ప్రథమ పౌరుడు భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణం వివేకానంద డిగ్రీ కళాశాలలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివేకానంద విద్యాసంస్థల కరస్పండెంట్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఆ దార్శనికుడికి ఘనంగా నివాళులు అర్పించారు. వారితో పాటు వివేకానంద కళాశాలలో డైరెక్టర్ విజయ్ కుమార్, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని, సాధారణ కుటుంబంలో పుట్టి అత్యుతన్న పదవిని అలంకరించినా నిరాడంబరంగానే జీవితం గడిపారని అన్నారు.మనం ఉన్నత చదువులు చదువుకోవడానికి,ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి పేదరికం అడ్డు రాదని చెప్పడానికి ఉదాహరణ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని అన్నారు. విద్యార్థులపై, యువతపై కలాంకు అపారమైన నమ్మకం ఉండేదని,ఆ మహనీయుడ్ని స్ఫూర్తి గా తీసుకుని నేటి యువతరం ఆ నమ్మకాన్ని నిలబెట్టాలని అన్నారు. భారతదేశాన్ని బలమైన అనుశక్తి దేశంగా తీర్చిదిద్దడంలో మిస్సైల్ మ్యాన్ అబ్దుల్ కలాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాటారంలో ల్యాండ్ రేగ్యులేషన్ సర్వే వేగవంతం

కాటారం,అక్టోబర్ 15 నవభూమి ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల సర్వే కాటారం మండలంలో శరవేగంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లో మంగళవారం సర్వే బృందం పనులు మొదలు పెట్టింది. కాటారం మండలంలో మండల పంచాయతీ అధికారి పి. వీరస్వామి ఆధ్వర్యంలో ల్యాండ్ రేగ్యులేషన్ సర్వే నిర్వహించారు. కొత్తపల్లి గ్రామం లో నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమంలో కాటారం మండల పంచాయతీ అధికారి వీరస్వామి పాల్గొని పలు సూచనలు,సలహాలు ఇచ్చారు. ఈ కార్య క్రమంలో టీం లీడర్, పంచాయతీ కార్యదర్శి షఖీర్ ఖాన్,నవ్య శ్రీ,పి.శ్రీనివాస్, నాగరాజు,రాజశేఖర్,వంశీకృష్ణ, గంగా ధరన్,ప్రవీణ్,కుమార స్వామి,రెవిన్యూ, ఇరిగేషన్, పంచాయతీ శాఖల ప్రతి నిధులు పాల్గొన్నారు.

నేడు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

చొప్పదండిఅక్టోబర్ 15 (నవభూమి): మహిళా సంఘాల ద్వారా నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి మండలంలో బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభిస్తారని ఏపీఎం నర్మద తెలిపారు. కాట్నపల్లి, గుమలాపూర్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారని కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు రైతులు పాల్గొంటారని పేర్కొన్నారు.

భారీ గుట్కా పట్టివేత

ఆసిఫాబాద్ జిల్లా కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో మంగళవారం రాత్రి రెండు లక్షల విలువ నిషేధిక గుట్కా ఉత్పత్తులను వాంకిడి పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ఏ ఎస్ ఐ పోశెట్టి తెలిపారు ఏఎస్ఐ పోశెట్టి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టుబడినవారిలో వాంకిడి మండల కేంద్రానికి చెందినవారు ఉన్నట్లు పేర్కొన్నారు. వాంకిడి మండల కేంద్రం నుంచి నిషేధిత పొగాకు ఉత్పత్తులను కారులో అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తున్నట్లుగా వచ్చిన సమాచారం మేరకు పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన నిషేధిత పోగాకులు పోలీసులు స్వాధీనం చేసుకొని ఇద్దరినీ అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.

కొవైడ్ - 19 వ్యాధి చేతుల పరిశుభ్రత

ప్రాముఖ్యిత పెంచింది

- ◆ ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవంపై ప్రజలకు అవగాహన
- ◆ కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక
- ◆ ఓడిపిలవంచలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

కాటారం,అక్టోబర్ 15 నవభూమి ప్రతినిధి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా అక్టోబర్ 15 మంగళవారం రోజున ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భం గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాటారం వైద్యాధికారిని డాక్టర్.మౌనిక ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒక ముఖ్య మైన నినాదంతో ముందు కొచ్చింధని,దీని ప్రధాన ఉద్దేశం చేతుల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత ఆరోగ్యాన్ని కాపాడే ఒక సులభమైన శక్తివంతమైన చర్యను గుర్తు చేయడమే అని తెలిపారు. వ్యక్తిగత స్థాయి నుండి ప్రపంచ స్థాయి వరకు ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవడంలో చేతులు కడుక్కోవడం ఎంత కీలకమో,ప్రజల జీవితాలలో పరిశుభ్రత ఎంత అవసరమో తెలియ జేస్తుంధని సూచించారు. కోవిడ్ -19 వ్యాధి వలన చేతులు కడుక్కోవడం యొక్క ప్రాముఖ్యత తెలిసిందని, చేతులు కడుక్కోవడం వంటి సులభమైన చర్యలు ఇన్ఫెక్షన్ల వ్యాప్తిని నియంత్రించడంలో కీలకమైన సాధనంగా మారాలి అని పేర్కొన్నారు. చేతులు కడుక్కోవడం అంటే కేవలం వ్యక్తిగత పరిశుభ్రత మాత్రమే కాధని అది సమాజం మొత్తం ఆరోగ్యాన్ని కాపాడే ముఖ్యమైన చర్య అని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో కాటారం వైద్యాధికారిని డాక్టర్. మౌనిక,ఏంఎల్ఏచ్ పి డాక్టర్ గీత,సిఎచ్ఓ నిర్మల, ఏఎన్ఎం విజయలక్ష్మి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ మౌనిక ఆదేశాను సారంగా ఒడిపిలవంచ గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య ఆరోగ్య శిబిరంలో ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. హ్యాండ్ వాష్ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఎలాంటి వ్యాధులు ప్రబలవని,ఇంటి చుట్టూ మురికి నీటి గుంటలు ఉన్నట్లయితే పూడ్చాలని,వాడేసిన కొబ్బరి బొండాలు ప్లాస్టిక్ కవర్లు పాత సామాన్లు ఉన్నట్లయితే వాటిలో దోమలు పుట్టి పెరుగుతాయని,ఇంటి చుట్టూ మురికి నీటి గుంట లో పూడ్చి వేయాలని,దోమ తెరలు వాడాలని,జెడ్ బిల్లలు వాడాలని,దోమలు పుట్టకుండా చూసు కోవాలని, ప్రజలు ప్రతి శుక్రవారం, మంగళవారం విధిగా డ్రై డేలు పాటించాలి అని తెలియజేశారు. గ్రామంలో డ్రై డే కార్యక్రమాలు నిర్వహించారు. జ్వరం పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ ఆరోగ్య శిబిరంలో ఏంఎల్ఏచ్ పి డాక్టర్.తిరుపతి,హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య ఏఎన్ఎం లు పద్మావతి,శ్యామల,అరుణ ఆశ కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శభాష్ మేఘన

- ◆ఎంబిబిఎస్ సీట్ సాధించిన మేఘనను అభినందించిన కేటీఆర్
- ◆షాద్‌నగర్‌లో టీ కొట్టు, టిఫిన్ నడుపుతున్న బైరమోని రమేష్
- ◆మంజుల దంపతుల కూతురు మేఘనకు సన్మానం
- ◆మేఘనకు నగదు ప్రోత్సాహక బహుమతిగా
- ◆రూ. 40,000 అందజేసిన ఎన్నారై శ్రీనివాస్

షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి: శభాష్ మేఘన ఆల్ ది బెస్ట్ అంటూ మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఓ పేద విద్యార్థిని అభినందించారు. ఎంబిబిఎస్ సీటు సాధించిన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణానికి చెందిన భైరవుని రమేష్ మంజుల దంపతుల కుమార్తె మేఘనను మంగళవారం కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. స్థానిక మున్సిపల్ చైర్మన్ నరేందర్ కౌన్సిలర్ బచ్చలి నరసింహులు విద్యార్థి మేఘనను మాజీ మంత్రి కేటీఆర్ కు పరిచయం చేశారు. పట్టణంలో టీ కొట్టు టిఫిన్ సెంటర్ నడుపుకుంటున్న భైరమోని రమేష్ మంజుల కుదురైన మేఘన ఎంబిబిఎస్ సీటు సాధించడం ఎంతో గొప్ప విషయమని కేటీఆర్ మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ సందర్భంగా ఎంబిబిఎస్ సీట్లు సాధించిన మేఘనకు ఎన్నారై పొట్టి శ్రీనివాస్ 40 వేల రూపాయలను నగదు ప్రోత్సాహకంగా అందజేశారు. ఎన్నారై పొట్టి శ్రీనివాస్ తల్లి పొట్టి అమృతమ్మ నగదును కేటీఆర్ చేతుల మీదుగా అందజేయడం విశేషం. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అంటూ ఓసినికవి చెప్పిన విధంగా పేదరికంలో పుట్టిన ఆర్థికంగా వెనకాడకుండా పై చదువులు చదివించిన మేఘన తల్లిదండ్రులు బైరమోని రమేష్ మంజుల కృషిపట్ల, విద్యార్థిని మేఘన సాధన పట్ల పలువురు అభినందిస్తున్నారు.

మేడిపల్లిలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే సీజనల్ వ్యాధులు దరిచేరవు

కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మౌనిక

MEDICAL CAMP

కాటారం,అక్టోబర్ 15 నవభూమి ప్రతినిధి: కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మేడిపల్లి గ్రామంలో సోమవారం రోజున ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేసారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,మురికి గుంటల లో నీరు నిలువ లేకుండ చూసుకోవాలని, దోమలు రాకుండా మెస్ డోర్ లు పెట్టుకోవాలని,సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా,కలరా,చికెన్ గున్యా,టైఫాయిడ్ లాంటి వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో కొబ్బరి బోండాలు,ప్లాస్టిక్ కవర్లు, పాత టైర్లు,లేకుండా ఎప్పటి కప్పుడు శుభ్రం చేసు కోవాలని తెలిపారు.వారం లో శుక్ర,మంగళ వారాలు డ్రై డే కార్య క్రమాలు నిర్వహించాలని సూచించారు.త్రాగు నీటిని కాచి వడబోసిన తర్వాతనే త్రాగాలని,జ్వరం వచ్చిన వెంటనే ఆరోగ్య కార్యకర్తను గాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను గాని సంప్రదించాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అన్ని రకాల జ్వరాలకు రక్త పరీక్షలు ఉచితంగానే చేయబడుతాయని, ప్రజలందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏంఎల్ఏచ్ పి డాక్టర్ ప్రియాంక,ఆరోగ్య విస్తరణ అధికారి తిరుపతి రెడ్డి,హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు,ఏఎన్ఎం కె.రజిత,ఆశా కార్యకర్త లక్ష్మి,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు యూట్యూబ్ ఛానల్

భద్రాద్రి దివ్యక్షేత్రం' పేరుతో ఏర్పాటు

భద్రాచలం-నవభూమి: భద్రాచలం రామాలయం తరఫున 'భద్రాద్రి దివ్యక్షేత్రం' పేరిట యూట్యూబ్ ఛానల్‌ను ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈఓ రమాదేవి మంగళవారం ప్రకటించారు.ఇందులో భద్రాచలంలోని ఉత్సవాల విశేషాలను, పూజల సమస్త సమాచారాన్ని అప్‌లోడ్ చేయనున్నారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రామ భక్తులకు ఇక్కడి రోజువారీ క్రతువుల గురించి వివరించే వెసులుబాటు లభించింది. ఇప్పటికే ఇది ట్రయల్ రన్ పూర్తి చేసుకుంది. భద్రాచలం రాములవారికి రెండు తెలుగు రాష్ట్రాలలో దాదాపు 1300 ఎకరాల భూమి ఉంది.సుమారు 68 కిలోల బంగారం, 980 కిలోల వెండి ఉంది. వీటికి సంబంధించిన పూర్తి వివరాలతో 20 నిమిషాల నిడివి ఉన్న ఏవీని తయారు చేశారు.

ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి

◆ వ్యవసాయ శాఖ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య డిమాండ్

షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి : రాజేంద్రనగర్ లో సిపిఐ జిల్లా ఆఫీసులో జిల్లా అధ్యక్షులు జే అంజయ్య అధ్యక్షతన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య మాట్లాడుతూ 78 సంవత్సరాల స్వతంత్ర కాలంలో ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన వ్యవసాయ కార్మికులైన అనగారిన పేదలకు భూ పంపిణీ మాత్రం జరగడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పేదలకు భూములు ఇస్తాం ఇండ్లు ఇస్తాం ఇళ్ల స్థలాలు ఇస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వస్తున్నారు తప్ప తీర పేదల సమస్యలు మాత్రం పరిష్కరించబడుతలేవని ఆయన తెలియజేశారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేదలే వ్యవసాయ కార్మికులుగా కూలీలుగా జీవిస్తున్న పరిస్థితి ఉందని వారికి నేటికీ కూడు గూడు గుడ్డ వ్యవసాయం చేసుకుని బ్రతకడానికి భూమి లేకపోవడం పాలకుల నిర్లక్ష్య వైఖరి తప్ప ఇంకోటి కాదు అని ఆయన ఘాటుగా విమర్శించారు ప్రభుత్వాలు తలుచుకుంటే పేదలకు భూమి రావడం పెద్ద పనేమీ కాదని బడా బాబుల చేతిలో వందలాది ఎకరాలు ఉన్నాయని ఆ భూములు ఎవడబ్బ సొమ్మని వాళ్ల పేరు పెట్టుకున్నారని ఆయన అడిగారు అసైన్మెంట్ చట్టాలు వచ్చినా చట్టం సక్రమంగా అమలు కాకపోవడం పాలకుల నిర్లక్ష్య వైఖరికి తార్కారమని ఆయన అన్నారు పేదల సమస్యలు పరిష్కారం కావాలంటే మొదట భూ పంపిణీ జరగాలని దానికోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భూ పోరాటలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు గతంలో కూడా అనేక పోరాటాలు చేసి ఎర్రజెండా నాయకత్వన పేదలకు భూములుపంపిణీ చేసిన చరిత్ర ఎర్రజెండాలకున్నదని ఆయన తెలియజేశారు ఎర్రజెండా ఎప్పుడు పేదలకు అండగా ఉంటుందని దానికోసం కార్యకర్తలు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గ్రామాలలో సమస్యలు తెలుసుకుని సమస్యలపై నిత్య పోరాటాలకు సిద్ధంగా వలసిన అవసరం ఉందని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ప్రధానంగా ఆర్ గారంటీల అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. నవంబర్ 29 30 తేదీలలో రాష్ట్ర సమితి సమావేశాలు శంషాబాద్ లో నిర్వహించి మొదటి రోజు రాష్ట్రస్థాయి సెమినార్ కూడా నిర్వహించ తలపెట్టామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మాజీ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగరావు రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ప్రబులిగం రాజేంద్రనగర్ మండలసిపిఐ కార్యదర్శి ఎండి రియాజ్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టి నరసింహారెడ్డి బి కే యం యు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు శివాల లక్ష్మయ్య జిల్లా ఉపాధ్యక్షులు గాలయ్య జిల్లా సమితి సభ్యులు రాములు స్వరూప తదితరులు పాల్గొన్నారు.

సిద్ధాపూర్ భూసేకరణలో జరిగిన

అక్రమణాలపై విచారణ చేయండి

◆ సిద్ధాపూర్ ఇండస్ట్రియల్ పార్క్ కోసం చేసిన భూ సేకరణ అవకతవకలపై మరోసారి ఫిర్యాదు

◆ జరిగిన అక్రమణాలపై విజిలెన్స్ కమిషన్ కు ఆధారాలతో సహా పిర్యాదు ఎమ్మెల్యే

◆ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి : కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు కోసం చేసిన భూసేకరణలో జరిగిన అవకతవకలు, భూ అక్రమాణాలపై ఈరోజు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలంగాణ విజిలెన్స్ కమిషనర్ యం.జి. గోపాల్ గారికి ఫిర్యాదు చేశారు. సిద్దాపుర్ గ్రామంలో సర్వే నెంబర్ 252 (122-00 ఎకరాల),278 (ఎకరాలు.66-29), మరియు సర్వే నెంబర్ 361 (ఎకరాలు.14-05 గుంటలు) లలో దాదాపు 230 ఎకరాల 10 గుంటల భూమిలో ఇండస్ట్రియల్ పార్కు అభివృద్ధి చేయుటకు గత ప్రభుత్వంలో నిర్ణయం తీసుకున్నారు. అయితే మొత్తం సేకరించిన భూమిలో దాదాపు 140 ఎకరాల భూమి అసైన్ భూమి, మిగతాది భూమి ప్రభుత్వం. తేదీ 08, 01, 2021 నాడు నమస్తే తెలంగాణ మరియు ఇతర దినపత్రికలలో భూమి సేకరణకు సంబంధించి ఫాం-సి నోటిఫికేషన్ ను జారీ చేసి దాదాపు 250 మంది రైతులను నుంచి 240 ఎకరాల 16 గుంటల భూమిని సేకరణ చేసినట్లు ప్రకటించి భూమి పరిహారం డబ్బులను వారి ఖాతాలకు జామచేయటం జరిగింది. అయితే సిద్ధాపూర్ గ్రామానికి చెందిన అసైన్డ్ పట్టాదారులు, ఖాస్తుదారు రైతులు భూసేకరణలో జరిగిన అక్రమణాలు ఎమ్మెల్యే దృష్టికి తెస్తూ....దాదాపు 80 మంది వ్యక్తులు భూ రికార్డులలో వారి పేరు నమోదు కాకున్నా పరిహారాన్ని పొందారు. అలాగే కొంత మంది వ్యక్తులు రెవెన్యూ రికార్డులలో వారి పేరుపై నమోదైన విస్తీర్ణం కన్నా అధిక పరిహారం పొందారు అని తెలిపారు. ఇట్టి విషయంపై లోతైన దర్యాప్తు చేసి భూసేకరణలో అక్రమణాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శంకర్ విజిలెన్స్ కమిషనర్ ఆధారంతో సహా లేఖను సమర్పించారు.

ప్రజాహితమే బిజెపి అభిమతం

బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కమ్మరి భూపాలచారి ముట్పూరు, ఉత్తరాశిపల్లి గ్రామాల్లో సభ్యత్వ నమోదు

షాద్ నగర్ నవభూమి ప్రతినిధి : బిజెపి సభ్యత్వ నమోదు అభియాన్ కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం ఉత్తరాశి పల్లి, ముట్పూరు గ్రామాలలో మండల సభ్యత్వ ప్రముఖ్ చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు కమ్మరి భూపాల చారి ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికి తిరిగి సభ్యత్వ నమోదును చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల అభీష్టానికి అనుగుణంగా సమర్థవంతమైన పరిపాలన సాగిస్తుందని, మోడీజీ అధికారం చేపట్టిన నాటినుండి దేశంలో బాంబు బెదిరింపులు, ఉగ్రవాదం తగ్గుముఖం పట్టిందని, అన్ని రంగాలలో భారతదేశాన్ని అతి తక్కువ కాలంలో నెంబర్ వన్ స్థానంలో ఉంచడానికి ప్రధానమంత్రి తీవ్రమైన కృషి చేస్తున్నారని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ అయిన భారతీయ జనతా పార్టీలో ప్రతి ఒక్కరు చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, విజయ్ కుమార్, రవీందర్ రెడ్డి, అభిలాష్, మహేందర్, గాలి శివ కుమార్, అనిల్, సురేష్, రామకృష్ణ, చెరుకుపల్లి సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన వెలిజర్ల గ్రామ కాంగ్రెస్ నేతలు

షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి : ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని వెలిజర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కందురి ముకుంద గౌడ్, కావాలి అనిమి గణేష్ గౌడ్, దేవగిరి కృష్ణ , కావాలి జగన్,అనిమీ చిన్న శివరాజ్ గౌడ్, మధుసూధన్ రెడ్డి, కావాలి నర్సింహులు (కేవిఎం), కావాలి బాల నర్సింహులు, కావాలి యాదయ్య, జనుముల యాదయ్య, దామర్లపల్లి యాదయ్య, తుప్పారి వెంకటయ్య, పల్లాటీ ప్రవీణ్, మైనార్టీ సెల్ నేత అన్వర్ పాషా, దాస్య నాయక్, మట్ట జంగయ్య, సూరిబాబు నాయక్, మంగలి ప్రవీణ్, మంద రాజు, తుప్పరి రమేష్, డాక్టర్ మల్లేష్, రోషయ్య, జాంగారి శ్రీకాంత్, జనుముల సురేష్, దిర్శనం సాయి, మంగలి వర ప్రసాద్, తదితరులు పాల్గన్నారు.

అమెరికాలో రోడ్డు ప్రమాదం.. ఏపీకి చెందిన ముగ్గురు మృతి

హైదరాబాద్‌-నవభూమి: అమెరికాలోని రాండాల్ఫ్ సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో అయిదుగురు ప్రవాస భారతీయులు మృతి చెందారు. వారిలో ఒక మహిళ సహా ముగ్గురు ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన వారు ఉన్నారు.రాష్ట్ర రహదారిపై దక్షిణ బాన్‌హామ్‌కు ఆరు మైళ్ల దూరంలో సాయంత్రం 6.45 గంటలకు (అమెరికా కాలమానం) రెండు వాహనాలు ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు టెక్సాస్ పబ్లిక్ సేఫ్టీ వర్గాలు తెలిపాయి. ప్రమాదానికి సంబంధించి పూర్వాపరాలు, మృతుల వివరాలు తెలియాల్సి ఉందని అక్కడి ప్రవాస భారతీయ ప్రతినిధులు తెలిపారు. ఘటనను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లామన్నారు.

సత్వరమే దొంగతనాలు అరికట్టండి

- ◆ షాద్‌నగర్ బిజెపి నేత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు “పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి”
- ◆ తరచూ జరుగుతున్న దొంగతనాలపై పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆందోళన
- ◆ షాద్‌నగర్ పోలీసులకు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి విజ్ఞప్తి
- ◆ బైకులు, సెల్ ఫోన్లు, పిక్ పాకెటింగ్ ను నిరోధించాలి
- ◆ సీసీ కెమెరాలపైనే ఆధారపడితే దొంగతనాలు ఆగవు

షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :షాద్ నగర్ పట్టణంలో ప్రజలకు ఆర్థిక భద్రత కరువైందని, కేవలం సీసీ కెమెరాలు పనిచేయకపోతే దొంగతనాలను పసిగట్టడంలో పోలీసులు విఫలం చెందుతున్నారని షాద్ నగర్ బిజెపి నేత రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో జరుగుతున్న చోరీలపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తరచూ చిన్న చిన్న దొంగతనాలతో పాటు బైక్ చోరీలు, సెల్ ఫోన్ దొంగతనాలు, పిక్ పాకెట్ నేరాలు అధికమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో షాద్ నగర్ బస్టాండ్ లో వరుస చోరీలు జరిగినట్లు తన దృష్టికి వచ్చిందని ఎంతోమంది బాధితులు తమ గౌడ్ తనకు వెళ్ళబుచ్చారని పేర్కొన్నారు. ముఖ్యంగా సెల్ఫోన్ల చోరీలు అత్యధికంగా జరుగుతున్నాయని ఆర్టీసీ బస్టాండ్ ఇంకా రైల్వే స్టేషన్ తదితర ప్రదీప్ ప్రాంతాలలో జేబు దొంగతనాలు తదితర చోరీలు వెలుగుచూస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారం పట్టణ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ పిడి నాయుడుతో మాట్లాడడం జరిగిందని పేర్కొన్నారు. జనం రద్దీ ప్రాంతాలలొ నిఘా నేత్రాలు పనిచేయడం లేదని చెప్పారని ఆయన పేర్కొన్నారు. అయితే వరుస చోరీలపై ఆయనను సంప్రదించగా వాటిని దర్యాప్తు చేస్తున్నామని చెప్పారని పేర్కొన్నారు. అయితే సీసీ కెమెరాలు పనిచేయకపోతే పోలీసు వ్యవస్థ ఉదాసీనతగా వ్యవహరించాల్సిన అవసరం లేదని ఆయన సూచించారు. నిఘా కెమెరాలు పనిచేసిన పని చేయకపోయినా చోరీలను అరికట్టడానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.సీసీ కెమెరాలు నిర్వహణ పై నిర్లక్ష్యం పట్టణంలో రద్దీగా ఉన్న ప్రాంతాలను ఇతర దుకాణ సముదాయాల వద్ద సీసీ కెమెరాలు పనిచేయకపోతే పోలీసులు దానిపై అప్రమత్తం చేసి వారితో సమావేశాలు నిర్వహించి వారిని చైతన్యపరచాల్సిన అవసరం ఉంటుందన్నారు. ముఖ్యంగా పబ్లిక్ ప్రాంతాలలో సిసి కెమెరాలు విఫలమైనప్పుడు కనీసం యజమానులను లేదా అధికారులను పిలిపించి వారికి కీలక సూచనలు జారీ చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. పట్టణంలో ఎక్కడెక్కడ పబ్లిక్ ప్లేసులో నిఘా నేత్రాలు పనిచేయడం లేదు వెంటనే పోలీసు శాఖ గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఎన్నో పరిశ్రమల యజమానులు స్థానిక పోలీసు అధికారులకు గతంలో లక్షలాది రూపాయలు ఇచ్చినట్లు తమ వద్ద సమాచారం ఉందని, మరి ఆ డబ్బులతో ఎక్కడెక్కడ సీసీ కెమెరాలు పెట్టారు శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు. గతంలో పనిచేసిన కొంతమంది అధికారులు సీసీ కెమెరాలు పేరిట “భారీ స్కాం”కు పాల్పడ్డారనే విమర్శలు బలంగా ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనేక పరిశ్రమల నుండి లక్షలాది రూపాయలు తీసుకున్న గతంలో పోలీసు అధికారులు అదేవిధంగా పౌరుల వద్ద ఇతర సంఘాల వద్ద చేసిన వసూళ్ల సంబంధించిన వ్యవహారంలో పారదర్శకత లోపించిందని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బాధితుల ఆవేదనను అర్థం చేసుకొని వీటిపై ప్రత్యేక సాధించాల్సిన అవసరం ఉందన్నారు బస్టాండ్ రైల్వే స్టేషన్ తదితర రద్దీ ప్రాంతాలలో ప్రత్యేక పోలీసు బలగాలను మోహరించాలని సూచించారు. ఇకపై పబ్లిక్ ప్లేసుల్లో పిక్ పాకెట్, సెల్ ఫోన్ల దొంగతనాలు బైక్ చోరీలు జరిగితే పోలీస్ స్టేషన్ ముందు బిజెపి ఆధ్వర్యంలో బయటా ఇస్తామని విష్ణువర్ధన్ రెడ్డి హెచ్చరించారు.

విడిపోని బంధానికి 22 ఏళ్లు..

అవిభక్త కవలలు వీణ-వాణీ

దంతాలపల్లి-నవభూమి: అవిభక్త కవలలు వీణ-వాణీ 22వ వసంతంలోకి అడుగుపెట్టనున్నారు. బుధవారం 22వ జన్మదినం జరుపుకోనున్నారు.

ఇద్దరు అవిభక్త కవలలను విడదీయాలని ప్రభుత్వాలను, వైద్యులను వేడుకుంటున్నా ఫలితం లేదని వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పుట్టినప్పటి నుంచి 13 ఏళ్ల దాకా హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆసుపత్రి వారికి అండగా నిలిచింది. కొంత కాలం క్రితం వీరిని హైదరాబాద్‌లోని శిశు విహార్ (స్టేట్‌హోం)కు తరలించారు.

22 ఏళ్లుగా అక్కడే..

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం గ్రామానికి చెందిన మారగాని మురళీ-నాగలక్ష్మి దంపతులకు నలుగురు కూతుర్లు, పెద్ద కుమార్తె బింధు, రెండో సంతానంగా వీణవాణీ అవిభక్త కవలలుగా జన్మించారు. సింధు నాలుగో సంతానం. 2003 అక్టోబర్ 16న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఇద్దరు జన్మించారు. పుట్టుకతో వీరు తలలు కలిసి జన్మించారు. నిరుపేద కుటుంబం కావడంతో రెండేళ్ల పాటు గుంటూరుకు చెందిన వైద్యుడు నాయుడమ్మ దగ్గర చికిత్స అందించారు. అనంతరం 2006లో హైదరాబాద్ నీలోఫర్ అసుపత్రికి తరలించారు. ఇద్దరిని వేరు చేసేందుకు ముంబయిలోని బ్రీచ్‌కండీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. మూడు నెలల పాటు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి ఆపరేషన్ చేయకుండా వైద్యులు చేతులెత్తేశారు.

పలు దేశాలకు చెందిన ప్రఖ్యాత వైద్యులు ఆపరేషన్ చేసేందుకు ముందుకు వచ్చిన నేటికి వారికి ఇబ్బందులు తప్పడం లేదని, శస్త్రచికిత్సకు అవసరమైన ఖర్చును ప్రభుత్వం భరించాలని కోరుతూ అప్పటి ముఖ్యమంత్రులను కలిసిన ఫలితం లేకుండా పోయిందని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. పిల్లలు రోజురోజుకు నరకయాతన అనుభవిస్తున్నారు. దీంతో తల్లిదండ్రులు వారిని వదిలి ఉండలేని పరిస్థితి. తమ పిల్లలకు శస్త్రచికిత్స చేసి వేరు చేయాలని వేడుకుంటున్నారు. వీణవాణీలు శిశువిహార్‌లో డిగ్రీ సీఏ చివరి సంవత్సరం విద్యనభ్యసిస్తున్నారు.